ఫారం – సి

తెలంగాణ ప్రభుత్వం

రెవెన్యూ(భూసేకరణ) శాఖ- కామారెడ్డి జిల్లా

**నోటిఫికెషన్**

(చట్టంలోని సెక్షన్ -11 క్రింద దీనిలో 10A మినహాయింపు కలదు)

(రూల్ 6/12 చూడుము)

కలెక్టర్, కామారెడ్డి ఫైల్ నెం జి1/ 1816 /2017 తేది: 26 (1[illegible])..09.2017

రెవిన్యూ డివిజనల్ అధికారి కామారెడ్డి ఫైల్ నెం:ఎ/1049/2017 తేది: 18.09.2017

జిల్లా గెజిట్, కామారెడ్డి నెం. 6 తేది: 27-09-2017.

ఈ దిగువ నిర్దిష్టపరిచిన కామారెడ్డి జిల్లా ,తాడువాయి మండలం,కాలోజివాడి గ్రామములో ఉన్న భూమి విస్తీర్ణం ఎకరములు 3.21 గుంటల భూమి ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా కాళేశ్వరం ప్రాజెక్ట్(పాకేజి నెం.22) లో ఉప కాలువలు త్రవ్వు నిమిత్తము ఈ దిగువ చూపిన భూమి అవసరమైయున్నది.

కావున ఈ ప్రాజెక్ట్ క్రింద కామారెడ్డి జిల్లా ,తాడువాయి మండలం, కాలోజివాడి గ్రామములో ఉన్న భూమి విస్తీర్ణం ఎకరములు 3.21 గుంటల భూమి ఈ క్రింద చూపిన విధముగా భూ సేకరణ పనుల ప్రారంభ నిమిత్తం ప్రకటన జారీ చేయనైనది.

షెడ్యూల్

గ్రామము: కాలోజివాడి మండలం : తాడువాయి జిల్లా: కామారెడ్డి

| వ.స | సర్వే. నెం | భూమి స్వభావం | భూమి రకము | భూ సేకరణ చేయు విస్తీర్ణం | భూమి పట్టా దారు / అనుభవ దారుదారు/ఆసక్తి దారు పేరు మరియు చిరునామా | సరిహద్దులు | | | | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | తూర్పు | పడమర | ఉత్తరం | దక్షిణ | రకము | సంఖ్య | రకము | విస్తీర్ణం |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| **1** | **95** | పట్టా | మెట్ట | **1.02** | రేకేందర్ శ్రీనివాస్ తండ్రి వెంకయ్య | **96** | రోడ్డు | సదాశివ నగర్ శివారు | **95** | -- | -- | -- | -- |
| **2** | **96** | పట్టా | మెట్ట | **2.19** | మంద రవీందర్ తండ్రి శంకరయ్య | సోలార్ | **95** | సదాశివ నగర్ శివారు | **95** | -- | -- | -- | -- |
| | | మొత్తము | | **3.21** | | | | | | | -- | -- | -- |

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాది ,పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ద మైన పరిహారాన్ని పొందే హక్కు ( తెలంగాణా సవరణ ) చట్టం ,2016 ( చట్టము నం. 21/2017 ) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరుపాధి ,పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ద మైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013,సెక్షన్ 11(1) (కేంద్ర చట్టము నెం 30/2013) ప్రకారం సంభందం కలిగిన వ్యక్తులుఅందరికి తెలియజేయుటకు గాను ఈ ప్రకటన జారీ చేయనైనది.

భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టరు, కామారెడ్డి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, కామారెడ్డి భూ సేకరణ వారి కార్యాలయములో ఉంచనైనది.సంబందిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యాలయాల పని వేళలలో తనిఖీ చేసుకునవచ్చును . తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము /జిల్లా కలెక్టరు కామారెడ్డి గారు మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, కామారెడ్డి గారిని మరియు వారి సిబ్బంది ఇట్టి భూసేకరణ కు సంబందించిన సెక్షన్ - 12 ప్రకారం పైన తెలిపిన భూములలో ఏదేని ప్రదేశములో ప్రవేశించి సర్వే జరిపి భూ కమతాన్ని కొలిచే అధికారం ,భూమిని త్రవ్వటానికి లేదా భూ స్వరూపం తెలుపు బోర్ వెయ్యటానికి మరియు అవసరమైన ఇతర చర్యలు చేపట్టటానికి అనుమతించనైనది.

సెక్షన్ 11 (4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించిన భూమి విషయములో జిల్లా కలెక్టర్ , కామారెడ్డి గారి అనుమతి లేకుండా నోటిఫికేషన్ జారీ చేసిన తేది నుండి ఆ నోటిఫికేషన్ లో ఉదహరించబడిన భూములకు సంబందించి ఎవరు ఎటువంటి (లావా దేవీలు) కొనుగోలు /అమ్మకాలు/ తాకట్టులు సంబందించిన చర్యలు చేపట్టరాదు.

సెక్షన్ (15) ప్రకారం, ఇట్టి ప్రకటన జారీ తర్వాత పైన చూపించిన భూములలో ఎలాంటి సంబందం ఉన్న వ్యక్తులైన భూసేకరణ పై అభ్యంతరములు మరియు ఇట్టి భూములలో ఎలాంటి సంబందం ఉన్న ఆసక్తి గల వ్యక్తులు నష్టపరిహారం కొరకు సంధి ద్వారా ఒప్పందం చేసుకొనుటకు ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినములలో కలెక్టరు,కామారెడ్డి / భూ సేకరణ & రెవెన్యూ డివిజనల్ అధికారి,కామారెడ్డి గారల ముందు వారి అభ్యంతరములు వ్రాత పూర్వకముగా తెలియజేయవచ్చును

26/9/17

| | | |
|---|---|---|
| భూసేకరణ&రెవెన్యూ మండలాధికారి<br>కామారెడ్డి | సంయుక్త కలెక్టర్<br>కామారెడ్డి | జిల్లా కలెక్టర్<br>కామారెడ్డి |